RNI No: TELTEL/2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ సంపుటి: 4 సంచిక:77 | ఆదివారం మార్చి 01, 2026 | పేజీలు 8 వెల: రూ.3-00



## మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పిన సీఎం

ఘటనపై అధికారులతో సమీక్ష

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



# సామర్లకోటలో మహా విషాదం

## బాణసంచా కేంద్రంలో ఘోర పేలుడు

21 మంది దుర్మరణం.. పలువురికి తీవ్ర గాయాలు

2లో



- ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిన భారీ శబ్దం
- పొలాల్లో పడిన మృతదేహాలు.. భయానక దృశ్యాలు
- సమీప పాఠశాల భవనానికి పగుళ్లు
- గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలింపు
- భద్రతా లోపాలపై స్థానికుల ఆగ్రహం
- ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి
- హోంమంత్రి వంగలపూడి అనితకు తక్షణ ఆదేశాలు
- బాధ్యులపై కఠిన చర్యలకు ప్రభుత్వం సంకల్పం

**వేద న్యూస్, కాకినాడ**

కాకినాడ జిల్లాలో మృత్యుఘోష.. సామర్లకోట మండలం వేట్లపాలెం సమీపంలోని సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ పరిశ్రమలో జరిగిన భారీ పేలుడు ఒక ప్రాంతాన్ని నిలువునా దహించివేసింది. క్షణాల్లోనే 21 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోగా, మృతదేహాలు ఛిద్రమైన తీరు అత్యంత హృదయ విదారకం. భద్రతా ప్రమాణాలు పాటించని నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలిగొనగా, ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా ఘటనాస్థలికి చేరుకుని బాధితులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## కోకాపేటలో శారదా పీఠానికి భూముల కొనసాగింపు



- జల మండలికి కేటాయింపులపై సమీక్ష
- నిర్మాణాల వివరాలు తెలియజేయలేదని ఆగ్రహం
- భూములు పీఠానికే కొనసాగించాలని సీఎం ఆదేశం
- శారదా పీఠం భూముల నిర్ణయంపై హరీశ్ రావు హర్షం

2లో



హైదరాబాద్‌ను కుప్పకూల్చింది

## కాంగ్రెస్ ప్రభుత్వమే

- రెండేళ్లలో అన్ని రంగాల్లో రాజధానికి దెబ్బ
- అవినీతి, రియల్ ఎస్టేట్ రాజకీయాలే కారణం
- నగర సమస్యలపై పోరాటానికి సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో



## హెచ్‌పీవీ టీకా కార్యక్రమానికి దేశవ్యాప్తంగా శ్రీకారం

- అజ్మేర్‌లో ప్రధానమంత్రి ప్రారంభం
- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణే లక్ష్యం
- కోట్లాది బాలికలకు ఉచిత రక్షణ

**వేద న్యూస్, డెస్క్**

మహిళల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హ్యూమన్ పాపిలోమా వైరస్‌ను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాజస్థాన్‌లోని అజ్మేర్ నగరంలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మహత్తర యత్నానికి శ్రీకారం చుట్టారు. మహిళల్లో అధికంగా కనిపిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు మరికొన్ని నివారించదగిన క్యాన్సర్ రకాల్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న గర్భాశయ క్యాన్సర్ కేసులు భారతదేశంలో కూడా గణనీయంగా ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో

ఉప్పొంగిన అభిమానం..

## వైఎస్ జగన్ ను కలిసిన పృథ్వీ

**వెల్లివిరిసిన ఆనందం.. జగన్‌ను కలిసి మురిసిన అభిమాని మనసు**

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ ఆశయ సాధకుడు, జగన్ వీరాభిమాని పృథ్వీ కుమార్ భాకరాపురం నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ జగన్ తో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా పృథ్వీ కుమార్ మాట్లాడుతూ..దివంగత మహానేత, సంక్షేమ రథసారథి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయసాధకుడిగా జగన్మోహన్ రెడ్డి రాజకీయాల్లో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. వైఎస్ ఆశయ సాధనకు తాను కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు. తన అభిమాన నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆయనతో కరచాలనం చేసిన సందర్భం తన జీవితంలో గుర్తుండిపోయే మధుర క్షణాలని, తన మనసు మురిసిపోతున్నదని, అభిమానము ఉప్పొంగి..ఆనందోత్సాహాలతో ఎగిరి గంతేస్తున్నదని పృథ్వీ కుమార్ వెల్లడించారు.



వేద న్యూస్



## హెచ్‌పీవీ టీకా కార్యక్రమానికి
# దేశవ్యాప్తంగా శ్రీకారం



**మొదటి పేజీ తరువాయి**

వెల్లడించింది. చిన్న వయస్సులోనే టీకా వేయడం ద్వారా భవిష్యత్తులో వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న ఆరోగ్య అవగాహన వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమాన్ని పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా విస్తృతంగా అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 14, 15 సంవత్సరాల వయస్సున్న బాలికలకు 'గార్డాసిల్' టీకాను ఉచితంగా అందించనున్నారు. ఈ టీకా హెచ్‌పీవీ వైరస్‌లోని ప్రధాన ప్రమాదకర రకాల నుంచి రక్షణ కల్పిస్తుంది. మొదటి దశలో సుమారు 1.15 కోట్ల బాలికలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, టీకా ప్రక్రియను పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం కేవలం టీకా పంపిణీతో మాత్రమే పరిమితం కాకుండా, మహిళల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించే దిశగా కూడా ముందుకు సాగనుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది కలిసి బాలికలకు టీకా అవసరంపై అవగాహన కల్పించాలని కేంద్రం సూచించింది. గర్భాశయ క్యాన్సర్ పూర్తిగా నివారించగలిగే వ్యాధి కావడంతో ముందస్తు రక్షణ చర్యలే ఉత్తమ మార్గమని నిపుణులు చెబుతున్నారు. దేశంలోని ప్రతి బాలిక ఆరోగ్యవంతంగా ఎదగాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రభుత్వం తెలిపింది. దీర్ఘకాలికంగా మహిళల ఆరోగ్య సూచికలను మెరుగుపరచడంలో ఈ టీకా కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్‌ను కుప్పకూల్చింది
# కాంగ్రెస్ ప్రభుత్వమే

- రెండు ఏళ్లలో అన్ని రంగాల్లో రాజధానికి దెబ్బ
- అవినీతి, రియల్ ఎస్టేట్ రాజకీయాలే కారణం
- నగర సమస్యలపై పోరాటానికి సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో అధోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెట్టివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. నగర ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన ఆర్థిక ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలకే ప్రాధాన్యత ఇస్తూ పరిపాలన సాగుతోందని ఆరోపించారు. హైదరాబాద్ పార్టీ నేతలతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధానిలో పారిశుధ్యం నుంచి ప్రజా రవాణా వరకు అన్ని రంగాల్లో పరిస్థితి దిగజారిందని కేటీఆర్ అన్నారు. దోమల నివారణలో వైఫల్యం, కరెంట్ కోతలు, తాగునీటి ఇబ్బందులు, చెత్త నిర్వహణ లోపాలు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని, నగర ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. తన స్వప్రయోజనాల కోసం 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేర్లతో కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఉన్న హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా నుంచి టీడీఆర్ వరకు పలు భూమి కుంభకోణాలు జరిగాయని, కుటుంబ సభ్యులు, అనుచరుల ప్రయోజనాల కోసం వేల కోట్ల రూపాయల భూముల వ్యవహారాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రజలు ఓట్లు వేయలేదన్న కక్షతోనే నగరంపై ప్రతీకార ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాల పాటు హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మెట్రో నగరంగా తీర్చిదిద్దామని కేటీఆర్ గుర్తు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయం, మెరుగైన పారిశుధ్యం, ప్రజా రవాణా వంటి అంశాల్లో నగరాన్ని ముందుకు తీసుకెళ్లామని పేర్కొన్నారు. అదే విశ్వాసంతో ప్రజలు రెండు సార్లు మేయర్ పీఠాన్ని తమ పార్టీకి అప్పగించారని అన్నారు. సమీక్షా సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాల్సిన నగర సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.

# సామర్లకోటలో మహా విషాదం

## బాణసంచా కేంద్రంలో ఘోర పేలుడు
## 21 మంది దుర్మరణం.. పలువురికి తీవ్ర గాయాలు

- ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిన భారీ శబ్దం
- పొలాల్లో పడిన మృతదేహాలు.. భయానక దృశ్యాలు
- సమీప పాఠశాల భవనానికి పగుళ్లు
- గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలింపు
- భద్రతా లోపాలపై స్థానికుల ఆగ్రహం
- ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి
- హోంమంత్రి వంగలపూడి అనితకు తక్షణ ఆదేశాలు
- బాధ్యులపై కఠిన చర్యలకు ప్రభుత్వం సంకల్పం

**వేద న్యూస్, కాకినాడ**



కాకినాడ జిల్లాలో శనివారం మధ్యాహ్నం జరిగిన ఘోర ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. సామర్లకోట మండలం వేట్లపాలెం, జి.మేడపాడు గ్రామాల మధ్య గోదావరి కాలువ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 18 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. పేలుడు తీవ్రత అత్యంత భయానకంగా ఉండటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికుల మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. కొన్ని శరీర భాగాలు పక్కనే ఉన్న పొలాల్లో పడినట్లు స్థానికులు తెలిపారు. పేలుడు శబ్దం దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం వరకు వినిపించిందని, దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కమ్మేశాయని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. పేలుడు ధాటికి సమీప గ్రామంలోని ఒక ప్రైవేటు పాఠశాల భవనం స్లాబ్‌కు కూడా పగుళ్లు వచ్చినట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. తీవ్రంగా గాయపడిన మరో 8 మందిని అంబులెన్సుల ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

బాణసంచా తయారీలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీకి అనుమతులు, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

### మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పిన సీఎం చంద్రబాబు

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో జరిగిన ఘోర అగ్నిప్రమాద స్థలానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేరుకున్నారు. బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన భారీ పేలుడు ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద స్థలాన్ని స్వయంగా పరిశీలించిన సీఎం అక్కడి భయానక పరిస్థితులను చూసి చలించిపోయారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రమాద తీవ్రత, పేలుడుకు గల కారణాలపై అక్కడికక్కడే అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలు ఎలా సాగుతున్నాయో సమీక్షించి, అవసరమైన అన్ని చర్యలు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. సీఎం వెంట బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. 'సూర్యశ్రీ ఫైర్ వర్క్స్' పరిశ్రమలో జరిగిన ఈ దుర్ఘటనలో 21 మంది మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమై సమీప పొలాల్లో పడటం అత్యంత విషాదకరమని సీఎం పేర్కొన్నారు. అనంతరం సామర్లకోట ఆసుపత్రికి వెళ్లిన ముఖ్యమంత్రి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సానుభూతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కోకాపేటలో శారదా పీఠానికి
# భూముల కొనసాగింపు

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**



- జల మండలికి కేటాయింపులపై సమీక్ష
- నిర్మాణాల వివరాలు తెలియజేయలేదని ఆగ్రహం
- భూములు పీఠానికే కొనసాగించాలని సీఎం ఆదేశం
- శారదా పీఠం భూముల నిర్ణయంపై హరీశ్ రావు హర్షం

హైదరాబాద్ కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఠానికి కేటాయించిన భూములను జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ కొనసాగుతున్న నిర్మాణ పనులపై పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణాల తాజా పరిస్థితిని తెలుసుకున్నారు. భూములను జల మండలికి కేటాయించే సమయంలో అక్కడ ఇప్పటికే కొనసాగుతున్న నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జల మండలికి చేసిన కేటాయింపులను రద్దు చేసి, భూములను శారదా పీఠానికే కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే నిర్మాణాలు, ఇతర పరిస్థితులపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వివరించాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### శారదా పీఠం భూముల నిర్ణయంపై హరీశ్ హర్షం

కోకాపేటలోని శారదా పీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం శుభపరిణామమని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ఆయన, ఇది భక్తుల విజయమని అభిప్రాయపడ్డారు. శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజశ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సరైన నిర్ణయం తీసుకోవడం స్వాగతార్హమని తెలిపారు. అదే సమయంలో, హెచ్ఎండీఏ ద్వారా నామినేషన్ పద్ధతిలో 17 ఎకరాల భూమి కేటాయింపుపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. స్పష్టమైన ప్రజాప్రయోజన ఆధారం లేకుండా పర్యావరణ నియమ నిబంధనలకు విరుద్ధంగా భూములు కేటాయించారని ఆరోపించారు. ఆ భూమిలో కొనసాగుతున్న క్రషర్ యూనిట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకునే ప్రభుత్వ నిర్ణయాలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని హరీశ్ రావు హెచ్చరించారు. అవసరమైతే ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు.

## 99 రోజుల 'ప్రణాళిక'కు శ్రీకారం

- మార్చి 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమం
- సాంకేతిక సంస్కరణలు, ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి
- సంక్షేమం నుంచి పారిశ్రామికాభివృద్ధి వరకు సమగ్ర కార్యాచరణ
- సీఎం రేవంత్ రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'ను చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నాలుగు కోట్ల ప్రజల పండుగగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి విస్తృతంగా చర్చించారు. దేశ అభివృద్ధి పథంలో తెలంగాణను తిరుగులేని ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని, ప్రత్యేక లోగోతో పాటు 99 రోజుల కార్యాచరణ షెడ్యూలును సిద్ధం చేయాలని సీఎస్‌కు సూచించారు. ఈ కాలంలో ఫైళ్ల క్లియరెన్స్‌తో పాటు అన్ని కార్యాలయాల్లో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

# ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య మళ్లీ వార్ షురూ..

**వేద న్యూస్, డెస్క్**

- ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుళ్ల
- దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి
- ముందస్తు చర్యల్లో భాగంగానే దాడులు చేశాం
- ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కట్జ్
- ఇరాన్‌పై దాడుల ప్రభావంతో ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం
- మధ్యప్రాచ్యానికి అన్ని విమాన సర్వీసులను నిలిపివేత

ఇరాన్‌పై ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేపట్టినట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ ప్రకటించారు. జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా ముందస్తు చర్యలుగా ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌కు ముప్పుగా మారిన కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని అధికార ప్రకటనలో వెల్లడించారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో ఇజ్రాయెల్‌లో దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. క్షిపణులు, డ్రోన్ల దాడుల అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వివరించారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నట్లు స్థానిక మాధ్యమాలు తెలిపాయి. బాంబుల వర్షంతో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పొగ కమ్ముకున్న దృశ్యాలు ప్రసారం అయ్యాయి. దాడులు విస్తృత స్థాయిలో జరిగినట్లు సమాచారం. కొందరు వర్గాలు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం సమీప ప్రాంతాలు కూడా లక్ష్యంగా మారినట్లు పేర్కొంటున్నాయి. అయితే అధికారిక ధృవీకరణ ఇంకా వెలువడలేదు. ఇజ్రాయెల్ భద్రతా దళాలు కీలక ప్రకటన చేస్తూ, మిత్ర దేశాలతో సమన్వయం కొనసాగుతున్నట్లు తెలిపినట్లు కొన్ని మాధ్యమాలు వెల్లడించాయి. ఇరాన్ నేతల నివాస ప్రాంతాలు కూడా లక్ష్యంగా మారినట్లు ప్రతిపక్ష వర్గాలు ఆరోపిస్తున్నాయి. తాజా పరిణామాలతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశమున్నట్లు అంతర్జాతీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో, అంతర్జాతీయ విమానయాన సేవలపై భారీ ప్రభావం చూపుతోంది. ఇరాన్‌పై మరికొన్ని దేశాలు ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలు ప్రారంభించిన నేపథ్యంలో ఎయిర్ ఇండియా మరియు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రయాణికుల భద్రతను అగ్రాధారంగా తీసుకుంటూ, మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థలాలకు పరుగులు చేసేందుకు ఉండే విమాన సర్వీసులను తక్షణమే నిలిపివేయడానికి నిర్ణయించారు. ఎయిర్ ఇండియా తన అధికారిక ప్రకటనలో తెలిపింది, మధ్యప్రాచ్య ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారినందున మా ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకే అన్ని గమ్యస్థానాలపై ఉన్న విమానాలను నిలిపివేస్తున్నాం. భద్రతా పరిస్థితిని నిరంతరం పరిశీలించి, అవసరమైతే మా ఆపరేషన్లను సర్దుబాటు చేస్తాం. అని సంస్థ ప్రయాణికులకు అన్ని విధాలా సహాయమిస్తుందని హామీ ఇచ్చింది. విమాన సేవలు నిలిపివేయడంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా ముందెత్తినట్లు తెలిపింది. గల్ఫ్ దేశాల్లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పశ్చిమాన అన్న దేశాలకు వెళ్లే అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ నిర్ణయం పెద్ద సంఖ్యలో ప్రయాణించే ప్రయాణికులకు, ప్రత్యేకంగా మధ్యప్రాచ్యంతో సంబంధిత టికెట్‌లు ఉన్న వారికి ప్రభావం చూపుతోంది. ప్రయాణికులు తమ విమానాల స్టేటస్ తెలుసుకోవాలంటే అన్‌లైన్‌లో లేదా 24 గంటల కాల్ సెంటర్ ద్వారా తెలుసుకోవచ్చు: 91 1169329333, 91 1169329999 రద్దైన ప్రయాణాల, టికెట్ మార్పుల వివరాలను ఎయిర్ ఇండియా వెబ్‌సైట్‌లోని 'మేనేజ్ బుకింగ్' విభాగంలో పొందవచ్చు. పరిస్థితి ఇంకా తీవ్రమైతే యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రతకు చేరే ప్రమాదం ఉందని విశ్లేషకులు చెప్పడం, ఈ నేపథ్యంలో విమాన సేవల నిలిపివేత ముందుచూపుగా తీసుకున్న చర్యని భావిస్తున్నారు.



# షైన్ పాఠశాలలో అలరించిన సైన్స్ ఎక్స్పో

**వేద న్యూస్, హన్మకొండ :**

సివి రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు హనుమకొండలోని రామ్ నగర్ షైన్ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. భౌతిక, రసాయనిక, జీవ,వృక్ష శాస్త్రాలకు సంబంధించి అనేక రకాల ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసిన అనేక రకాల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మొత్తం సైన్స్ తో ముడిపడి ఉంటాయని సైన్స్ లేకుండా ప్రపంచం ముందుకు సాగటం కష్టమని వివరించారు. అందుకు తగ్గట్టుగా నేటి విద్యార్థులు సైన్స్ను ఒక సబ్జెక్టుగా కాకుండా విద్యార్థులు జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ అనేది మంచికి వాడితే మెరుగైన ఫలితాలు ఇస్తుందని చెడుగా వాడితే అది మానవ మనుగడకే ప్రమాదం అని సూచించారు విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ గొప్పగా వాడుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆశించారు. ఈ



కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ మూగల రామకుమార్, షైన్ ఉన్నత పాఠశాల రాంనగర్ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పడమర ప్రభుత్వ పాఠశాలలో
# ఘనంగా సైన్స్ దినోత్సవం

**వేద న్యూస్, మెట్‌పల్లి ప్రతినిధి:**



మేడిపల్లి పడమర జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శాస్త్రీయ ప్రయోగాలతో ఆకట్టుకున్నారు. రియోస్టాట్, ఎలక్ట్రో ప్లేటింగ్, న్యూటన్ మొదటి నియమం, లీనియర్ మొమెంటం, ఆక్సిజన్ ప్రాముఖ్యత, డైనమో మోటార్ వంటి ప్రయోగాలను ప్రదర్శించారు. జీవశాస్త్ర చార్టులు, హైడ్రోజన్ బెలూన్ ప్రయోగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులు సైన్స్ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. సైన్స్ ఉపాధ్యాయులు పుప్పాల నాగన్న, పి. శ్రీదేవి సైన్స్ దినోత్సవం నిర్వహణ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేక సైన్స్ క్విజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్. నాగమణి, ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మలత, నాగన్న, జ్యోతి, భీమన్న, సొప్పరి శ్రీనివాస్, లక్ష్మి పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు మొగిలిపాలెం (డిష్) నర్సయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, నిరుపేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల నిజం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో తన సొంతింటి కల నెరవేరిందని పేర్కొన్నారు. ఇందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన




**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు, ఆటో యూనియన్ సభ్యులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై రమాకాంత్ సూచించారు. అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

### – ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సీఐ, ఎస్ఐలకు సన్మానం

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమాకాంత్, సీఐ శ్రీనివాస్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు, భద్రతా సూచనల పై వివరించారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎడపెల్లి అంజయ్య ఆధ్వర్యంలో సీఐ, ఎస్ఐలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల మోహన్, ఉప సర్పంచ్ మెరుపుల చందన జెలంధర్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సహకార సంఘంలో ఈగ సుదర్శన్‌కు ఘన వీడ్కోలు

**వేద న్యూస్, రుద్రూర్:**

రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో స్టాఫ్ మెంబర్‌గా పనిచేస్తున్న ఈగ సుదర్శన్ శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సహకార సంఘం ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇందూరి సునీత చంద్రశేఖర్, సహకార సంఘ మెంబర్లు, సిబ్బంది ఈగ సుదర్శన్‌కు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సభలో మాట్లాడిన సభ్యులు, 1990 నుండి 36 సంవత్సరాలపాటు ఇంచార్జ్ సెక్రటరీగా, సెక్రటరీగా, స్టాఫ్ మెంబర్‌గా నిజాయితీగా సేవలందించిన వ్యక్తి ఈగ సుదర్శన్ అని కొనియాడారు. గతంలో కొన్ని కారణాలవల్ల సస్పెన్షన్ ఎదురైనా, 2020లో మళ్లీ విధుల్లో చేరి సేవలు కొనసాగించారని పేర్కొన్నారు. ఆయన సేవలు సహకార సంఘానికి చిరస్మరణీయమని అన్నారు. ఈ సందర్భంగా ఈగ సుదర్శన్ మాట్లాడుతూ, 36 ఏళ్ల సేవకు తగిన గుర్తింపు, ప్రయోజనాలు లభించలేదని తెలిపారు. గ్రామ సర్పంచ్, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు



సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గుర్ల గోపి, ఏముల గజేందర్, తోట శంకర్ పటేల్, అడప శంకర్, బొట్టే గజేందర్, సురేష్, సాగర సంఘ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో వార్డు సభ్యులకు గ్రామీణ అభివృద్ధి శిక్షణ

**వేద న్యూస్, శాయంపేట:**



తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శాయంపేట రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన గ్రామ వార్డు సభ్యులకు ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణలో భాగంగా పారిశుధ్యం, సానిటేషన్, తాగునీటి సమస్యలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం చివరలో పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన సభ్యులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ శిక్షణలో మండలంలోని పెద్దకోడేపాక గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పైండ్ల సునీత, కోత్వాలు రవళిక, కోగిల శంకర్, కుక్కల గణేష్, చంద్ర రఘుపతి, రేణికుంట్ల శివ, సుమన్, మంద సదానందం, నాగెల్లి కిషోర్, రేణికుంట్ల స్వాతి, కోగిల అరుణ, మంద మౌనిక, గోడిశాల లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమే

### – మున్సిపల్ కమిషనర్ రాజలింగు

**వేద న్యూస్, మందమర్రి:**



ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలతో మమేకమై, నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తించడం అభినందనీయమని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జూనియర్ అసిస్టెంట్ షేక్ జాహిర్ పదవీ విరమణ సందర్భంగా ఘన వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయనను శాలువాతో సత్కరించి, పూలబొకే, జ్ఞాపిక అందజేశారు. షేక్ జాహిర్ చేసిన సేవలను కొనియాడుతూ, కార్యాలయ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఎ. రాణి, జూనియర్ అసిస్టెంట్లు వసంత్, విమలరాణి, పున్నం చందర్, శ్రీకర్, వెంకటేష్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు మనోజ్, సాయి, నిఖిల్, రాజ్‌కుమార్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళితవాడలో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**వేద న్యూస్, నల్లబెల్లి:**



నల్లబెల్లి మండలం నాగరాజుపల్లిలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో దళితవాడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చొరవతో స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. గ్రామ ప్రజలకు ఈ రోడ్డు ద్వారా రాకపోకలు సులభతరం అవుతాయని, గ్రామాభివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విష్ణు, వార్డు సభ్యులు పబ్బు రాజేష్, ఉట్కూరు కృష్ణ, ఏడాకుల సంపత్ రెడ్డి, చిట్యాల ఉపేందర్ రెడ్డి, బైరి వెంకటేశ్వర్లు, వల్లే పైడి ఆకుల సతీష్, ముస్కు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న పంటలు.. ఆవేదనలో రైతులు

### – రంగయ్య చెరువు ఎడమ కాలువకు నీరు లేక ఎండిపోతున్న 900 ఎకరాలు

**వేద న్యూస్, నల్లబెల్లి:**



గోవిందాపురం శివారు రంగయ్య చెరువులో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ, ఎడమ కాలువకు నీరు విడుదల చేయకపోవడంతో సుమారు 900 ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందన లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గొల్లపల్లి, దబ్బీర్పేట, రామారావు తండా, ఇటకాలపల్లి, రాజుపేట ప్రాంతాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుడి, ఎడమ కాలువల ద్వారా సుమారు 3,000 ఎకరాలకు సాగునీరు అందించే ఈ చెరువు ఎడమ కాలువ నిర్లక్ష్యానికి గురవడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి పంటలను రక్షించాలని వారు డిమాండ్

# జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైన వేణు

**వేద న్యూస్, చందుర్తి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన సర్దని రాజేశంపద్మ దంపతుల కుమారుడు సర్దని వేణు జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికయ్యాడు. వేములవాడలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాల్లో పాల్గొని మెరుగైన ప్రతిభ కనబరచడంతో ఆయనకు జాతీయ స్థాయి పోటీల్లో చోటు లభించింది. ప్రస్తుతం వేణు కరీంనగర్ జిల్లా ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. జాతీయ స్థాయికి ఎంపికైన వేణును గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



వేద న్యూస్

ఆదివారం మార్చి 01, 2026

# మరిపెడలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



**వేద న్యూస్, మరిపెడ:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు వాహనదారుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ శిబిరాన్ని చేపట్టారు. శిబిరంలో మరిపెడ సీఐ రాజ్‌కుమార్ గౌడ్, ఎస్సై వీరబద్రం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వారు స్వయంగా కంటి పరీక్షలు చేయించుకుని రోడ్డు భద్రతలో శారీరక ఆరోగ్య ప్రాధాన్యతను వివరించారు. ఆటో, లారీ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వైద్యులు సూచించారు. కంటి వైద్యులు డ్రైవర్లకు సమగ్ర పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికి కంటి అద్దాలు అందించేందుకు డా. సురేందర్ (ఐ స్పెషలిస్ట్), రవీందర్ ఐ గ్లాసెస్ సహకరించారు. ఈ సందర్భంగా సీఐ రాజ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి డ్రైవర్ కంటి ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం అవసరమని, రోడ్డు ప్రమాదాల నివారణలో ఇది కీలకమని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, స్థానిక వాహనదారులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా

- కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వేద న్యూస్, శాయంపేట:**

భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను 23 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం రూ. 23,02,668 విలువైన చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ఎటువంటి అంతరాయం లేకుండా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రయోజన కార్యక్రమాల అమలుతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారికి సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, సర్పంచ్ చింతల రామారవిపాల్, నాయకులు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిందం రవి, నిమ్మల రమేష్, మారపెల్లి వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల హై స్కూల్ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న సర్పంచ్



**వేద న్యూస్, కారేపల్లి:**

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం వెంకట్య తండా గ్రామంలోని నిర్మల హై స్కూల్‌లో జాతీయ సైన్స్ ఫెయిర్ శనివారం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా రూపొందిం చిన వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులను ప్రదర్శించి, వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. చంద్రయాన్-3 నమూనా, నర్వస్ సిస్టమ్, రెస్పిరేటరీ సిస్టమ్, విండ్ మిల్, వాటర్ ప్యూరిఫికేషన్, డయాలసిస్, హార్ట్ వర్కింగ్ మోడల్, రోబోటిక్ సిస్టమ్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేనిల మాట్లాడుతూ, విద్యార్థుల సృజనాత్మకత, మనో వికాసానికి సైన్స్ ఫెయిర్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ, 1928 ఫిబ్రవరి 28న సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్న సందర్భంగా ప్రతి ఏడాది జాతీయ సైన్స్ డే జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. విద్యార్థులు రామన్‌ను ఆదర్శంగా తీసుకుని శాస్త్రరంగంలో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఘనంగా సైన్స్ డే



**వేద న్యూస్, కాసిపేట:**

దేవాపూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఆర్. గోపాల్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ప్రముఖ శాస్త్రవేత్త సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయురాళ్లు హరిత (ఫిజికల్ సైన్స్), ఉజ్వల (బయాలజీ) విజ్ఞాన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు సి.వి. రామన్ జీవిత చరిత్ర, ఆయన కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్'పై ఉపన్యాసాలు చేశారు. ఎలక్ట్రిక్ కండక్టివిటీ, ఆమ్లాలుక్షారాలు, గుండె భాగాలు, కిడ్నీ నిర్మాణం, థర్మామీటర్ ఉపయోగాలు వంటి అంశాలపై ప్రయోగాలు, నమూనాల ద్వారా వివరణ ఇచ్చారు. విద్యార్థులు రూపొందించిన అవయవ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, సి.వి. రామన్ దేశానికి గర్వకారణమని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని శాస్త్రరంగంలో రాణించాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులై భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సత్యప్రియ, గంగాభవాని, మమత, లక్ష్మి, బి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నీటి కష్టాలకు చెక్ పెడుతున్న సర్పంచ్



**వేద న్యూస్, కారేపల్లి:**

వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని మొట్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పొడుగు పెంటయ్య తెలిపారు. సింగరేణి మండల పరిధిలోని చింతలపాడు గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల నూతన సర్పంచుల శిక్షణలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కమిషనర్ మధులత ఇచ్చిన సూచనల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ట్యాంకుల నిల్వ సామర్థ్యం, మోటార్ల పనితీరు, పైపులైన్ల స్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామ ప్రజలు కూడా నీటిని పొదుపుగా వినియోగించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పష్టమైన చూపు సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే
- సిరిసిల్ల, వేములవాడలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల, వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో 'అరైవ్-ఆలైవ్' కార్యక్రమం భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. కాత్యాయని, ఎల్.వి. ప్రసాద్ హాస్పిటల్స్ (సిరిసిల్ల), లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, మాతృశ్రీ, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ సహకారంతో ఈ శిబిరాలు ఏర్పాటు చేశారు. శిబిరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'అరైవ్-ఆలైవ్' కార్యక్రమంలో భాగంగా ఈ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రైవర్ల పాత్ర రోడ్డు భద్రతలో కీలకమని, వయస్సు పెరిగే కొద్దీ చూపు మందగించడం సహజమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ వినియోగం వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. శిబిరానికి సహకరించిన వైద్య సంస్థలు, లయన్స్ క్లబ్ సభ్యులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, డీఎస్పీ నాగేంద్రచారి, ఇన్‌స్పెక్టర్లు కృష్ణ, వీరప్రసాద్, ఎస్ఐలు, డా. చికోటి సంతోష్, లయన్స్ క్లబ్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# గల్ఫ్ మృతుల కుటుంబాల పరిస్థితులపై అధ్యయనం

- పలు ప్రాంతాల్లో పర్యటించిన ఢిల్లీకి చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పూనమ్



**వేద న్యూస్, ముస్తాబాద్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లి ఆకస్మికంగా మరణించిన కార్మికుల కుటుంబాల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఢిల్లీకి చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గూడెం, పోతుగల్ ప్రాంతాల్లో ఆమె బాధిత కుటుంబాలను కలిశారు. 20-08-2022న దుబాయ్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన దొంతు నరసయ్య కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఆయన భార్య పుష్పలత, కుమార్తెలు శృతి, నితుషాలతో మాట్లాడి మరణానికి గల కారణాలు, మృతదేహం స్వదేశానికి రానికెంత సమయం పట్టింది, ప్రభుత్వం నుంచి అందిన ఆర్థిక సహాయం వంటి వివరాలు తెలుసుకున్నారు. గల్ఫ్ దేశాల్లో భారతీయులు మరణించినప్పుడు కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలను జాతీయ స్థాయిలో వెలుగులోకి తీసుకురావడమే తన లక్ష్యమని పూనమ్ అగర్వాల్ తెలిపారు. ఈ పర్యటనలో ఎన్ఆర్ఐ అడ్వైజర్ కమిటీ సభ్యుడు స్వదేశ్ పరికిపండ్ల, ఎన్ఆర్ఐ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ నాయకులు గజ్జల రాజు, గుండెల్ని శ్రీనివాస్, ఎల్లయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల పరిధిలో పెద్దపులి కలకలం

- ఆవుల మందపై దాడి
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక



**వేద న్యూస్, భీమారం:**

భీమారం మండలం కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. గత ఆదివారం మోత్కరావుపేట గ్రామ శివారులోని చెరువు వద్ద పులి ఆనవాళ్లు గుర్తించిన అటవీ శాఖ అధికారులు, వారం రోజుల్లోనే అదే ప్రాంతంలో పులి మళ్లీ సంచరించినట్లు ధృవీకరించారు. శనివారం తెల్లవారుజామున మోత్కరావుపేట సమీపంలో ఆవుల మందపై పెద్దపులి దాడి చేసింది. ఈ ఘటనలో మూడు ఆవులు తీవ్రంగా గాయపడ్డాయి. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీ అధికారులు, లభించిన ఆనవాళ్ల ఆధారంగా దాడి పెద్దపులిదేనని నిర్ధారించారు. పులి కదలికల నేపథ్యంలో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పశువులను అడవి అంచుల్లో ఒంటరిగా మేపకూడదని, రాత్రి వేళల్లో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని కోరారు. గ్రామ పరిసరాల్లో ఫారెస్ట్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తూ పులి కదలికలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# యువకుడిపై అర్ధరాత్రి దాడి

- సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్లో కలకలం




**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్ ప్రాంతంలో అర్ధరాత్రి జరిగిన దాడి ఘటన స్థానికంగా కలకలం రేపింది. రోడ్డుపై ఓ యువకుడిని కొందరు వ్యక్తులు వెంబడించి దాడి చేస్తున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డ్ కావడంతో వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. స్థానికుల సమాచారం మేరకు, అర్ధరాత్రి సమయంలో కొంతమంది యువకులు రోడ్లపై హల్చల్ చేస్తూ ఒక వ్యక్తిని పట్టుకుని తీవ్రంగా కొట్టినట్లు తెలుస్తోంది. బాధితుడు గాయపడినట్లు సమాచారం. ఘటనకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా దుండగులను గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల అధికారిక ప్రకటన అనంతరం వెల్లడికానున్నాయి.

# ఏండ్లు గడిచినా రోడ్డు వేయరా?

- నగరంలో రోడ్ల నిర్మాణం పైన పటారం.. లోన లొటారం
- తిరుమల్ నగర్ ప్రజల బాధలపై పట్టింపు లేదా?
- స్మార్ట్ పనులో కోట్ల రూపాయల అవినీతి జరిగింది
- విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి
- సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు



**వేద న్యూస్, కరీంనగర్:**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 40వ డివిజన్ పరిధిలో గల తిరుమల్‌నగర్ నుంచి కాట్రాంపూర్, హనుమాన్‌నగర్ వెళ్లే రహదారిని తవ్వి వదిలేయడంతో గత కొద్ది సంవత్సరాలుగా వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు ఆరోపించారు. రోడ్డును బాగు చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో రోడ్ల నిర్మాణం "పైన పటారండ లోన లోటారం" అన్నట్టుగా జరుగుతోందని అన్నారు. ప్రధాన రహదారులను మాత్రమే అభివృద్ధి చేస్తూ, అంతర్గత రహదారులను పట్టించుకునే నాధుడే లేదని ఆరోపించారు. అధ్వానంగా ఉన్న రహదారులను మరమ్మతు చేయడంలో మున్సిపల్ యంత్రాంగం ఘోర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, ముఖ్యంగా తిరుమల్‌నగర్ రోడ్డును పట్టించుకోకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పేరిట కోట్ల రూపాయల నిధులు వచ్చినప్పటికీ, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. స్మార్ట్ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన మేయర్ స్పందించి నగరంలోని పెండింగ్ రహదారి పనులకు తక్షణం నిధులు కేటాయించాలని, తిరుమల్ నగర్ రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని కోరారు. లేనిపక్షంలో నగర ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ఆం దోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# గంగాధర పోలీస్ స్టేషన్ తనిఖీ

**వేద న్యూస్, గంగాధర:**



కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ట్రైనీ ఐపీఎస్ అధికారి సోహం శనివారం గంగాధర పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మాల్ఖానా నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌లో అమలులో ఉన్న 5ఎస్ విధానం అమలు తీరును సమీక్షించి, దాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాల సంరక్షణ, రికార్డు నిర్వహణ, కోర్టు కేసులకు సంబంధించిన విధానాలను పరిశీలించారు. 2023, 2024, 2025 సంవత్సరాలకు సంబంధించిన నమోదైన కేసులు, పెండింగ్ కేసుల స్థితి, డిస్పోజల్ శాతం, దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక, నాణ్యమైన సేవలు అందించడంలో పోలీస్ సిబ్బంది మరింత చురుకుగా వ్యవహరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వంశీకృష్ణ, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్మశానవాటికలో నీటి సమస్యకు చెక్

- బోర్‌వెల్‌కు మోటార్ ఏర్పాటు



**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్మశానవాటికలో నీటి సమస్యకు చెక్ పడింది. అక్కడి బోరువెల్‌కు నూతన మోటార్‌ను సర్పంచ్ ఎం. రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా నీటి కొరత కారణంగా అంత్యక్రియలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సమస్యను గుర్తించిన సర్పంచ్ తక్షణ చర్యలు తీసుకుని మోటార్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, శ్మశానవాటికలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాకం సుమన్, అంతటి శ్రీకాంత్, చేరాల వంశీ, కూనబోయిన రఘు, కారోబార్ నర్సయ్య, చాత్లర బాబు, రాము, కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

**వేద న్యూస్, మానకొండూర్:**



మానకొండూర్ మండలంలోని గట్టు దుద్దెనపల్లి గ్రామానికి చెందిన మంద నాగయ్య (60) గ్రామ పంచాయితీలో పరిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్నారు. శనివారం విధి నిర్వహణలో భాగంగా ఇంటికి భోజనానికి వచ్చి, అనంతరం సైకిల్‌పై గ్రామ పంచాయతీ కార్యాలయానికి బయలుదేరిన సమయంలో కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగయ్య వెన్నెముకకు తీవ్ర గాయాలు కావడంతో రోడ్డుపై పడిపోయారు. స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇవ్వగా, ఈఎంటి గూడూరు సతీష్ రెడ్డి, పైలట్ ఖలీల్ ఉల్లా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. అనంతరం క్షతగాత్రుడిని కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

- సేవాగుణం చాటుకున్న వీర్నపల్లి ఉప సర్పంచ్ జక్కుల నరేష్

**వేద న్యూస్, వీర్నపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నెలకొన్న నీటి సమస్యకు స్థానిక ఉప సర్పంచ్ జక్కుల నరేష్ తక్షణ పరిష్కారం చూపించారు. అధికారిగా ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, స్వయంగా మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించడం గ్రామస్థుల ప్రశంసలను అందుకుంది. అంగన్‌వాడీ కేంద్రంపై ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి వాష్‌రూమ్‌లకు వెళ్లే పైప్‌లైన్‌ను కోతులు విరగ్గొట్టడంతో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో చిన్నారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిశుభ్రత నిర్వహణలో సమస్యలు ఏర్పడి, కేంద్ర కార్యకలాపాలు అంతరాయం కలిగాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప సర్పంచ్ వెంటనే స్పందించి స్వయంగా రంగంలోకి దిగారు. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను పరిశీలించి, పాడైన భాగాలను తొలగించి కొత్త పైపులు అమర్చారు. మరమ్మత్తులు పూర్తిచేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రంలో సమస్య పూర్తిగా పరిష్కారమైంది. పదవిలో ఉన్నప్పటికీ సామాన్యుడిలా ముందుకు వచ్చి పని చేసిన ఉప సర్పంచ్ తీరుపై గ్రామస్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను తనవిగా భావించి వెంటనే స్పందించడం నిజమైన ప్రజా సేవకుడి లక్షణమని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ జక్కుల నరేష్ సేవాభావం ఇతర ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# శంకర దాసమయ్య మేరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టేలర్స్ డే

**వేద న్యూస్, మెట్‌పల్లి ప్రతినిధి:**



కోరుట్ల పట్టణంలోని శ్రీ శంకర దాసమయ్య మేరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టేలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 27వ వార్డు బీజేపీ కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు రామగిరి గణేష్, కార్యదర్శి గట్ల శ్రీనివాస్, ఆడిటర్లు కర్నె లక్ష్మణ్, కొట్టూరి రమేష్, సలహాదారులు రామగిరి సత్తయ్య, పెద్ది రమేష్, సంఘ కిషోర్, సభ్యులు రామగిరి లక్ష్మణ్, గట్ల నవీన్, గట్ల అరుణ్‌కుమార్, సంఘ శ్రీనివాస్, పెద్ది కిషోర్ తదితరులు హాజరయ్యారు. సంఘ సభ్యులు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టుల ను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ కాంతి కిరణాలపై పరిశోధన చేసి "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకుని శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సైన్స్ లేని ప్రపంచాన్ని ఊహించలేమని, శాస్త్రీయ ఆలోచనలతోనే భవిష్యత్తు బంగారుమయం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, రమేష్, సంతోష్, తిరుపతి, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, స్వాతి, సునీత తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ పీఎంశ్రీ పాఠశాల సందర్శన

- విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:**



వేములవాడ పట్టణంలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ & అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పీఎంశ్రీ పథకం కింద అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులను పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన స్కౌట్స్ అండ్ గైడ్స్, కరాటే, యోగా కార్యక్రమాలను ఆయన అభినందించారు. అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు రాణించేలా తగిన ప్రోత్సాహం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, పాఠశాల విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్దన్ రావు, సమగ్ర శిక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ విక్రమ్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ దబ్బెడ హన్మండ్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల బుకింగ్ యాప్‌పై సమీక్ష సమావేశం

**వేద న్యూస్, శంకరపట్నం:**



శంకరపట్నం మండలంలోని కేశవపట్నం రైతు వేదికలో సొసైటీలు, ఆగ్రోస్ కేంద్రాలు, ఫర్టిలైజర్ డీలర్లతో ఎరువుల బుకింగ్ యాప్‌పై వ్యవసాయ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. యూరియా సరఫరా జరిగిన రోజున ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు లేదా సాయంత్రం 4 గంటలకు మాత్రమే ఆన్‌లైన్ బుకింగ్ సమాచారం అప్‌డేట్ చేయాలని సూచించారు. దీంతో రైతులు రోజంతా ఫోన్లు చూస్తూ గాబరా పడకుండా, నిర్ణీత సమయాల్లోనే బుకింగ్ చేసుకునే వీలుంటుందని తెలిపారు. యూరియాను తప్పనిసరిగా ఆన్‌లైన్ విధానంలోనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏవో వెంకటేష్, ఏఈఓ రాజ్‌కుమార్ మరియు ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

- ఏఎస్పీ రుత్విక్ సాయి

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:**



రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు చురుకుగా భాగస్వామ్యం కావాలని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి సూచించారు. అగ్రహారంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రహదారి భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, ట్రాఫిక్ సీఐ సురేశ్, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేద న్యూస్

ఆదివారం మార్చి 01, 2026

# రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## – సీఎంను కోరిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:**



వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి మూడో విడత నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో సీఎంను కలిసిన ఆయన, ఆలయ అభివృద్ధి కోసం మొదటి విడతలో రూ. 50 కోట్లు, రెండో విడతలో రూ. 100 కోట్లు ఇప్పటికే మంజూరయ్యాయని గుర్తు చేశారు. మూడో విడత నిధులను తక్షణమే విడుదల చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు సమగ్ర అభివృద్ధి అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# నాటు బాంబు పేలి పాడి గేదెకు గాయాలు

## – గర్జనపల్లిలో ప్రమాదకర ఘటన

**వేద న్యూస్, వీర్నపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో నాటు బాంబు పేలడంతో పాడి గేదె తీవ్రంగా గాయపడిన ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు గేదె సమీపంలోని వ్యవసాయ పొలంలో మేత మేస్తుండగా, అక్కడ ఏర్పాటు చేసిన నాటు బాంబు అకస్మాత్తుగా పేలింది. పేలుడు ప్రభావంతో గేదె ముఖ భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. భారీ శబ్దం వినిపించడంతో గ్రామస్తులు భయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పశువైద్యులు ఘటనాస్థలికి చేరుకుని గేదెకు ప్రాథమిక చికిత్స అందించి తదుపరి చికిత్స కొనసాగిస్తున్నారు. అడవి పందులు వంటి జంతువుల నుంచి పంటలను రక్షించేందుకు కొందరు రైతులు అక్రమంగా నాటు బాంబులు ఏర్పాటు చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే బాంబు పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు భావిస్తున్నారు. ఇలాంటి ప్రమాదకర పరికరాల వినియోగం వల్ల పశువులు, మనుషుల ప్రాణాలకు ముప్పు ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాటు బాంబుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.

# నియోజకవర్గంలోని చెరువులు నింపాలి

## – మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:**



వేములవాడ నియోజకవర్గంలో ఫాజుల్‌నగర్ నుంచి రుద్రంగి వరకు ఉన్న చెరువులను నింపేందుకు నారాయణపూర్ వద్ద రెండో మోటార్ ప్రారంభించాలని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి మంత్రిని కలిసిన ఆయన, సాగునీటి అవసరాలపై వివరించారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనుల పురోగతిపై మంత్రితో చర్చించి, పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# శాస్త్ర విజ్ఞానంతోనే ఉజ్వల భవిష్యత్తు

## – వాణి విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:**



విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంపొందించుకుని, నిరంతరం ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతిక నమూనాలను పరిశీలించి అభినందించారు. ప్రతి స్టాల్ వద్ద విద్యార్థులతో మాట్లాడి వారి ఆలోచనా విధానాన్ని తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ, సైన్స్ కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా దైనందిన జీవిత సమస్యలకు పరిష్కారాలు కనుగొనే సాధనంగా మారాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విద్యా రంగంలో మార్పులు తీసుకువస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో రూ. 200 కోట్లతో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పాఠశాల కరస్పాండెంట్లు బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్, యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, గంభీరావుపేట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, శాస్త్రవేత్త సి.వి. రామన్ కనుగొన్న "రామన్ ఎఫెక్ట్"కు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకుని, నూతన ఆవిష్కరణలు చేసి సమాజానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. 2026 థీమ్ "కేటలైజింగ్ వికసిత్ భారత్"లో భాగంగా "ఉమెన్ ఇన్ సైన్స్" ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, శాస్త్రీయ రంగంలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ మోడల్స్, పోస్టర్లు, రంగోలీలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ వారి ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పాక ధర్మపురి, డాక్టర్ జె. శ్రావణ్ కుమార్, డాక్టర్ ఎన్. ఆది విష్ణు, వి. వాణి, డాక్టర్ కె.వి. బిక్షమయ్య, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ పీఎంశ్రీ పాఠశాల సందర్శన

## – విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:**



వేములవాడ పట్టణంలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పీఎంశ్రీ పథకం కింద అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకు పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్కౌట్స్ అండ్ గైడ్స్, కరాటే, యోగా కార్యక్రమాలను అభినందించారు. అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు రాణించేలా తగిన ప్రోత్సాహం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, పాఠశాల విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్దన్ రావు, సమగ్ర శిక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ విక్రమ్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ దబ్బెడ హన్మండ్లు, ప్రధానోపాధ్యాయులు రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన చర్యలు

## – వందరోజుల హెల్త్ మిషన్‌కు ఏర్పాట్లు పూర్తి
## – జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరిక



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**

జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హెచ్చరించారు. పలు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి, రోగులకు కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆస్పత్రులను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారుల సమావేశం నిర్వహించి వందరోజుల హెల్త్ మిషన్‌పై దిశానిర్దేశం చేశారు. మార్చి 4 నుంచి జూన్ 9 వరకు నాలుగు దశల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో 30 ఏళ్లు పైబడిన మహిళలు, 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు రక్తపోటు, మధుమేహం, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. క్షయవ్యాధి పరీక్షలు, గర్భిణీ స్త్రీలు మరియు పిల్లల తల్లులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. హెల్త్ మిషన్ విజయవంతం కోసం మండల వైద్యాధికారులకు ముందస్తు శిక్షణ ఇచ్చారు. సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ నహీమ మరియు మండల వైద్యాధికారులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు.

# ఘనంగా టైలర్స్ దినోత్సవం

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:**



ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వేములవాడ పట్టణంలో లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సభ్యులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అసో సియేషన్ అధ్యక్షుడు సింగర్ శ్రీను మాట్లాడుతూ, ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా టైలర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికాకు చెందిన విలియమ్స్ 1845లో కుట్టు యంత్రాన్ని రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితమిచ్చారని పేర్కొన్నారు. టైలరింగ్ వృత్తిపై అనేక కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ఈ వృత్తికి సమాజంలో గౌరవ స్థానం ఉండాలని ఆయన అన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగికి ఘన వీడ్కోలు

వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సహాయ కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించిన బ్రహ్మన్నగారి శ్రీనివాస్ శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వేములవాడలోని భీమేశ్వర సదన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కూరగాయల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. టి.ఎన్.జి.ఓస్ స్పెషల్ యూనిట్, మినిస్టీరియల్ మరియు నాలుగో తరగతి సిబ్బంది యూనియన్ సభ్యులు, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయం తరఫున శ్రీనివాస్‌కు స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం మరియు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా, ఆలయ ఉద్యోగులు శాలువాతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. అలాగే వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహించి, బదిలీపై యాదగిరిగుట్టలో పర్యవేక్షకులుగా సేవలందించిన కాంచనపల్లి నటరాజు పదవీ విరమణ సందర్భంగా కూడా సభలో ప్రస్తావించి వారి సేవలను ప్రశంసించారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరం

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి:**



రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేములవాడలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఏసీపీ రుత్విక్ సాయి ప్రారంభించారు. పోలీసు శాఖ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెవీ వాహనాలు, లారీలు, ఆటోలు, ఇతర గూడ్స్ వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, నిరంతర పరీక్షల ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.

# వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

## – జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ బోయిన్‌పల్లి లోని వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హత గల గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. అకాడమీలో 5వ తరగతి ప్రవేశాలతో పాటు బ్యాక్‌లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నారు. మొత్తం 21 ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 6వ తరగతికి 9, 7వ తరగతికి 5, 8వ తరగతికి 5, 9వ తరగతికి 2 ఖాళీలు ఉన్నాయి. లంబాడ, కోయ, గోండు, కోలం, చెంచు, నాయక్‌పోడ్ గిరిజన వర్గాలతో పాటు బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన విద్యార్థులు కూడా అర్హులని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, కరీంనగర్‌లో మార్చి 12, 2026లోపు కార్యాలయ పనివేళల్లో సమర్పించాలని సూచించారు. అభ్యర్థుల వయస్సు 31 ఆగస్టు 2026 నాటికి 9 నుంచి 11 సంవత్సరాల మధ్య ఉండాలి. విద్యార్థుల ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దేహదారుఢ్య పరీక్షల ఆధారంగా జరుగుతుంది. ఎంపిక ప్రక్రియ మార్చి 13 నుంచి 18, 2026 వరకు కరీంనగర్‌లో నిర్వహించబడుతుంది. మరిన్ని వివరాలకు 8686451313 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు.

వేద న్యూస్

ఆదివారం మార్చి 01, 2026

## సురభి కాన్వెంట్ హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు



**వేద న్యూస్, గంగాధర:**

గంగాధర మండలం మధురా నగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హైస్కూల్‌లో 30వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. మూడు దశాబ్దాల విజయవంతమైన విద్యాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. సినీ, జానపద గీతాలకు అనుగుణంగా చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'రాను బొంబాయికి రానూ..' పాటకు చిన్నారులు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. మూడు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పాఠశాల అనేక మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిందని సభికులు పేర్కొన్నారు. ఇక్కడ చదివిన పలువురు ఉన్నత స్థానాలు సాధించి పాఠశాలకు పేరు తెచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం, ప్రధానోపాధ్యాయులు చిప్ప వీరనర్సయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి టాపర్స్‌ను అందించడం తమ పాఠశాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. కార్యక్రమానికి రంగారావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## రికార్డ్ అసిస్టెంట్ ఆత్మహత్య



**వేద న్యూస్, బాన్సువాడ:**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం దేశాయిపేట ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ అహ్మద్ (50) శనివారం కళాశాల భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. రెండంతస్తుల భవనం పై నుంచి కింద పడడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతుడికి మద్యపాన అలవాటు ఉండేదని, రమజాన్ మాసం నేపథ్యంలో ఇటీవల తాగడం మానేశాడని, గత కొన్ని రోజులుగా అతని ప్రవర్తనలో మార్పు కనిపించిందని సహోద్యోగులు తెలిపారు. శనివారం ఉదయం మృతుడు బాన్సువాడ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కుటుంబ సభ్యులు తనను బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు సహోద్యోగులు పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు

**– లబ్ధిదారులతో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**



**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఘనంగా గృహ ప్రవేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులతో ఆనందం పంచుకున్నారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన శారదతిరుపతి, లతదేవయ్య, అగుళ్ల స్వామిలు నాయకులను ఆహ్వానించారు. ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తదితరులు గృహప్రవేశాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ మొదటి విడతలో 3600 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో మరో 3600 ఇళ్లను మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇసుక సరఫరా నుంచి బిల్లుల చెల్లింపుల వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుందని తెలిపారు. నిరుపేదలకు సొంత ఇల్లు కలను సాకారం చేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, గ్రామ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## కర్తవ్య నిర్వహణలో కౌన్సిలర్

**– 28వ వార్డు అభివృద్ధియే లక్ష్యంగా కృషి చేస్తున్న ఒగ్గు రమేష్**



**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని 28వ వార్డులో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. వార్డులోని ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన కౌన్సిలర్ ఒగ్గు రమేష్ డ్రైనేజీ మోరీ పనుల్లో స్వయంగా పాల్గొని ప్రజల అభినందనలు అందుకుంటున్నారు.వార్డులో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించేవి. ఈ నేపథ్యంలో స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిగణలోకి తీసుకుని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను ప్రారంభించారు. పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్నది ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కార దిశగా ముందుకు సాగుతున్న ఆయన విధానాన్ని స్థానికులు ప్రశంసిస్తున్నారు. "మా వార్డు అభివృద్ధి కోసం కౌన్సిలర్ దగ్గరుండి కృషి చేయడం ఎంతో సంతోషకరం. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలి" అని వార్డు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.వార్డు అభివృద్ధి, ప్రజా సేవే తన ధ్యేయమని, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యం ముందుకు సాగుతున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి 28వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

## సామాన్య భక్తులకు కూడా వీఐపీ సౌకర్యాలు కల్పించాలి

**– 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై మంత్రి సమీక్ష**




**వేద న్యూస్, జగిత్యాల:**

2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి పుష్కరాల ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. 2015 పుష్కరాల్లో జిల్లాలోని ఘాట్ల వద్ద సుమారు 1.50 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేయగా, 2027 పుష్కరాలకు సుమారు 4 కోట్ల మంది భక్తులు రానున్నారని అధికారులు అంచనా వేశారు. అభివృద్ధి పనులపై రూపొందించిన ప్రణాళికలను మంత్రి సమీక్షించి, అవసరమైన మార్పులు సూచించారు. జగిత్యాల జిల్లాలో చేపట్టే పనులకు రూ.940 కోట్ల అంచనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్యం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పుష్కరాల సందర్భంగా వీఐపీ భక్తుల మాదిరిగానే సామాన్య భక్తులకు కూడా సమాన సౌకర్యాలు కల్పించాలని మంత్రి స్పష్టం చేశారు. గోదావరి నది వెంట ఉన్న ఆలయాలను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి చేయాలని, గత పుష్కరాల కంటే మెరుగైన ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. సమీక్ష సమావేశానికి హాజరు కాని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, నిధుల కేటాయింపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. మరో 10 రోజుల్లో తిరిగి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు.

## కాసిపేట-1 గనిలో నాగేశ్వరరావుకు సన్మానం

**– ఏడుగురికి పదోన్నతి పత్రాల పంపిణీ**



**వేద న్యూస్, కాసిపేట:**

కాసిపేట–1 గనిలో 39 ఏళ్ల సుదీర్ఘ సేవల అనంతరం పదవీ విరమణ చేసిన అసిస్టెంట్ సూపరింటెండెంట్ సూరంపూడి నాగేశ్వరరావును యాజమాన్యం, ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. బదిలీ ఫిల్లర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి అసిస్టెంట్ సూపరింటెండెంట్ స్థాయికి ఎదిగి విశిష్ట సేవలందించిన నాగేశ్వరరావుకు మేనేజర్ సతీష్ శాలువా, జ్ఞాపిక అందజేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బియ్యల వెంకటస్వామి, పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీనారాయణ తదితరులు సత్కరించారు. నాగేశ్వరరావు క్రమశిక్షణ గల వ్యక్తిగా సంస్థకు విశేష సేవలందించారని నాయకులు కొనియాడారు. కంపెనీ, ఉద్యోగుల మధ్య వారధిగా పనిచేసి ఉత్పత్తి, రక్షణ అంశాల్లో నిక్కచ్చిగా వ్యవహరించారని మేనేజర్ పేర్కొన్నారు. అదే కార్యక్రమంలో కాసిపేట1 ఇంక్లైన్‌లో పనిచేస్తున్న 7 మంది ఓవర్‌మెన్‌లకు హెడ్ ఓవర్‌మెన్ పదోన్నతి పత్రాలను మేనేజర్ సతీష్, ఏఐటీయూసీ నాయకులు అందజేశారు. పదోన్నతి పొందిన ఉద్యోగులను యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో సీపీఐ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్, సీఐటీయూ నాయకులు, అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80% ఉద్యోగాలు ఇవ్వాలి

**– బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా – ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే హరీష్ రావు**



**వేద న్యూస్, కాజీపేట:**

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ శనివారం కాజీపేట చౌరస్తాలో ధర్నా నిర్వహించింది. హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొలువుల కోసం కొట్లాట కార్యక్రమానికి ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని, రైల్వేకు సంబంధించిన వ్యాపార అవకాశాల్లో కూడా స్థానికులకు భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. కేంద్రంలోని కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తెలంగాణకు అన్యాయం చేశాయని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**– గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్**




**వేద న్యూస్ , జమ్మికుంట:**

టైలర్స్ డే సందర్భంగా జమ్మికుంట పట్టణంలో ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట పట్టణ టైలర్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి టైలర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో టైలర్ల వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ప్రతి ఇంటి అవసరాల్లో వారి సేవలు కీలకమని కొనియాడారు. టైలర్ల సంక్షేమం కోసం మున్సిపాలిటీ తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కనుమ శ్రీనివాస్, అలాగే మహేశ్వర్, మల్లికార్జున్, శ్రీహరి, సజ్జు తదితరులు పాల్గొన్నారు.టైలర్స్ డే సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఐక్యతను చాటిన ఈకార్యక్రమం విజయవంతం కావడంతో టైలర్స్ అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**వేద న్యూస్, మందమర్రి:**

టైలర్స్ డే సందర్భంగా మందమర్రి పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో మేరు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి మార్కెట్ వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, గడ్డం ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మేరు సంఘం గౌరవ అధ్యక్షులు స్వర్గస్తులైన రాయబారపు జనార్ధన్ స్మరణార్థం ఐదు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేరు సంఘం ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ టైలర్స్, బుటిక్, మిషన్ కుట్టే వారు, మగ్గం వర్క్ చేసే వారికి ప్రభుత్వాలు సబ్సిడీలు, పనిముట్లు అందించాలని కోరారు. మార్కెట్ వ్యాపార సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ సబ్సిడీలు కావాలనుకునే వ్యాపారులకు బ్యాంకుల ద్వారా సహాయం చేయడానికి మార్కెట్ కమిటీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం టైలర్స్‌కు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు, సభ్యులు, టైలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెట్టుగుట్టపై శ్రీరామ జన్మనక్షత్రం 'పునర్వసు' ప్రత్యేక పూజలు



**వేద న్యూస్, మడికొండ:**

వరంగల్ మహానగరంలోని మెట్టుగుట్టపై ఉన్న శ్రీ మెట్టురామలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాలలో శనివారం శ్రీరామచంద్ర స్వామి జన్మనక్షత్రం 'పునర్వసు' సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలమూర్తికి పంచామృతాభిషేకం చేసి, ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం యాగశాలలో శ్రీరామ మూలమంత్ర హోమం నిర్వహించారు. మార్చి 3న జరిగే చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 గంటలకు నిత్యపూజలు, నైవేద్యం అనంతరం ఆలయ ద్వారబంధనం చేపట్టనున్నట్లు ఈవో తెలిపారు. మరుసటి రోజు బుధవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం దర్శనాలు, ఆర్జిత సేవలు యథావిధిగా కొనసాగుతాయని వెల్లడించారు. భక్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# వైద్యులపై దాడి హేయనీయం

– ఐఎంఏ హుజురాబాద్ జమ్మికుంట శాఖ అధ్యక్షుడు డాక్టర్ కనవేన తిరుపతి

**వేద న్యూస్, జమ్మికుంట:**

ప్రజల ఆరోగ్యం కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్న వైద్యులపై దాడి చేయడంతో పాటు సామగ్రిని ధ్వంసం చేయడం హేయనీయమైన చర్య అని ఐ ఎం ఏ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ జమ్మికుంట శాఖ అధ్యక్షుడు డాక్టర్ కనవేన తిరుపతి అన్నారు. హైదరాబాదులోని రెండు ఆసుపత్రులలో రోగి మృతికి కారణం వైద్యులు అంటూ.. వారి బంధువులు ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రిలో ఉన్న సామగ్రిని ధ్వంసం చేశారు. దీనికి నిరసనగా.. శనివారం ఐఎంఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్క డాక్టరు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని, దుర దృష్టవ శాత్తు చికిత్స జరుగుతున్న సమయంలో రోగి ప్రాణాలు కాపాడలేకపోయినందుకు.. డాక్టర్లు శతవిధాలుగా బాధపడడం జరుగుతుందని, వారి మృతికి వైద్యులే కారణమంటూ.. బంధువులు ఆసుపత్రి సిబ్బందిపై, ఆసుపత్రులపై దాడి చేయడం సరైన చర్య కాదని అన్నారు. వైద్యం



అందించడంలో ప్రతి ఒక్క డాక్టరు కృషి చేయడం జరుగుతుందని., పౌర పాటున జరిగే మరణాలవల్ల వైద్యులే కారణమంటూ ..దూషిస్తూ దాడులు చేయడం సరైన చర్య కాదని , ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వైద్యం చేస్తున్న డాక్టర్లను కాపాడవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నిరసనలో వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రాణి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి, ఊడుగుల సురేష్ ,డాక్టర్ కిషోర్, ఆకుల శ్రీనివాస్, సురేష్, శరత్ ,ప్రణీత తో పాటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుకు స్వాగతం పలికిన రాంపూర్ గ్రామస్తులు

**వేద న్యూస్, రాంపూర్:**



కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలన్న డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నాకు హాజరైన మాజీ మంత్రి హరీష్ రావుకు రాంపూర్ 46వ డివిజన్‌లో ఘన స్వాగతం లభించింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తక్కళ్ళపల్లి రాంగోపాల్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించి ఆయనకు స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు పూలమొక్కలు అందిస్తూ నినాదాలతో ఆత్మీయంగా ఆహ్వానించారు. రాంపూర్ గ్రామం గులాబీ మయంగా మారింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. రాంపూర్ గ్రామానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హరీష్ రావు హామీ ఇచ్చినట్లు తెలిపారు. గతంలో పీహెచ్‌సీ హెల్త్ సెంటర్ మంజూరు చేయించినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, జిల్లా, డివిజన్ నాయకులు, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు రామలింగేశ్వర స్వామి జాతరకు పోదాం

– నేటి నుంచి అట్టహాసంగా ప్రారంభం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



కాకతీయ కాలం నుంచి ప్రసిద్ధి చెందిన ఆమనగల్లు శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర నేటి నుంచి అట్టహాసంగా ప్రారంభం కానుంది. రాష్ట్రంలోనే ప్రముఖ జాతరలలో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ వేడుకలు నాలుగు రోజుల పాటు వైభవంగా కొనసాగనున్నాయి. గణపతి పూజతో జాతర ప్రారంభమవుతుంది. రెండో రోజు ధ్వజారోహణం, స్వామివారి ఎదుర్కోలు జరుగుతాయి. మూడో రోజు సంస్కృతిక కార్యక్రమాలు, శివపార్వతుల కళ్యాణం గ్రామ పురోహితులు నారాయణ సూరి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ నిర్వహించనున్నారు. నాలుగో రోజు అగ్నిగుండాలు, భద్రకాళి అమ్మవారికి బోనాల సమర్పణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అగ్నిగుండాలు, నంది వాహన సేవ ఈ జాతర ప్రత్యేకతలు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. శివపార్వతుల కళ్యాణంలో దంపతులు పాల్గొని తీర్థప్రసాదాలు ఇచ్చిపుచ్చుకుంటారు. జాతరలో కబడ్డీ, ఎడ్ల పందాలు, క్యారమ్స్, కోలాటం, చెస్ వంటి క్రీడా పోటీలు నిర్వహించి



విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మిర్యాలగూడభీమారం మార్గంలో ప్రతి ఐదు నిమిషాలకు బస్సు సౌకర్యం కల్పించామని చెప్పారు. ఎస్సై డి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జాతరను ప్రారంభించ నున్నారు. కులమతాలకు అతీతంగా జాతరను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# పదవీ విరమణ అనంతర బెనిఫిట్స్‌ను వేగంగా అందించాలి

– మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సీహెచ్ అశోక్

**వేద న్యూస్, మందమర్రి:**



సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పొందవలసిన అన్ని టర్మినల్ బెనిఫిట్స్‌ను నిర్దిష్ట గడువులో అందేలా చర్యలు తీసుకోవాలని మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సీహెచ్ అశోక్ సూచించారు. శనివారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సేవా వివరాల నమోదు, కోర్టు కేసుల సమాచారం తదితర అంశాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కారుణ్య నియామకాల ప్రక్రియను ఆలస్యం చేయకుండా అర్హులైన వారికి త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎలాంటి లోపాలు లేకుండా పరిశీలించుకోవాలని సూచించారు. జీరో పెండెన్సీ లక్ష్యంతో ప్రతి అధికారి పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎం.డి. ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు కార్తీక్, వంశీ, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



**వేద న్యూస్ వికారాబాద్ :**

వికారాబాద్‌లో విషాదం నెలకొంది. పట్టణంలోని గంగారాం సాయి బాబా కాలనీలో మహిళా కానిస్టేబుల్ బలిజ దివ్య ఆత్మహత్య చేసుకుంది. బలిజ దివ్య కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ధరూర్ సీఐ కార్యాలయానికి ఆమె అటాచ్‌గా పనిచేస్తున్నారు. అయితే శనివారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, కాసిపేట:**



కాసిపేటలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఫిబ్రవరి 28న నిర్వహించిన వేడుకల్లో భాగంగా వైజ్ఞానిక మేళా, పోస్టర్ ప్రదర్శన, సైన్స్ రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటేశ్వర స్వామి హాజరై "రామన్ ఎఫెక్ట్" ప్రాముఖ్యతను వివరించారు. దేశ అభివృద్ధిలో శాస్త్ర విజ్ఞాన పాత్రను, పర్యావరణంపై వైజ్ఞానిక అభివృద్ధి ప్రభావాన్ని విశదీకరించారు. ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో శాస్త్ర విజ్ఞానాన్ని అన్వయిస్తూ వినూత్న ఆలోచనలు చేయాలని సూచించారు. పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో రోబోటిక్స్ పరికరాలతో విద్యార్థులు రూపొందిస్తున్న ప్రాజెక్టులను ఆయన ప్రశంసించారు. సైన్స్ ఉపాధ్యాయులు ప్రవీణ్, గణేష్, సుష్మా మాధురి, మహేశ్వరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలకు సిద్ధం కావాలి

**వేద న్యూస్, వరంగల్:**




మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు పదో తరగతి విద్యార్థులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని డైట్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ సోమయ్య, సివిల్ సప్లై వరంగల్ జిల్లా మేనేజర్ సంధ్య సూచించారు. వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల –గిర్మాజిపేటలో శనివారం నిర్వహించిన టెన్త్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి అధ్యక్షతన, టెన్త్ క్లాస్ ఉపాధ్యాయుడు భూపాల్ రెడ్డి పర్యవేక్షణలో సమావేశం జరిగింది. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదివేలా తల్లిదండ్రులు ఇంటి వద్ద పర్యవేక్షించాలని సూచించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కృషి చేసి మెరిట్ సాధించాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ప్రశంసించారు. సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సామాజిక ఆర్థిక సర్వే

– అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**వేద న్యూస్, ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు చర్యల్లో ఇళ్లు కోల్పోయిన వారి సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన 340 మంది గుర్తించినట్లు తెలిపారు. అలాగే ఇతర జిల్లాలకు చెందిన 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఉన్నట్లు వెల్లడించారు. సర్వే పూర్తయ్యిన తర్వాత అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత వ్యక్తులు తమ గ్రామాల్లో అందుబాటులో ఉండి సర్వేకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# రోడ్ లారీ యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవం

**వేద న్యూస్, ఖమ్మం ప్రతినిధి:**



కోదాడ క్రాస్ రోడ్, పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన లారీ యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ సలహాదారు నరేంద్ర, అధ్యక్షుడు ఉపేంద్ర, ప్రెసిడెంట్ కిషన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని, పరస్పరం సహకరించుకుంటూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు పాషా, గిరి, భద్రం, సెక్రటరీ జానీ, ట్రెజరర్ సైదులు, జాయింట్ సెక్రటరీలు నరసరావు, హనుమంతు, ఈసీ సభ్యులు వెంకటేష్, వడ్లకొండ శీను, దిలీప్, శ్రీకాంత్, ఫయాజ్, సీతారాం, చిట్టిబాబు, రఘు తదితరులు పాల్గొన్నారు. అనంతరం లారీ యూనియన్ పాలకవర్గ సభ్యులు మార్కర్ యూనియన్ అధ్యక్షుడు కిషన్, సెక్రటరీ జానీని ఘనంగా సన్మానించారు.

# మద్యం మత్తులో తల్లిని తగులబెట్టిన కొడుకు

**వేద న్యూస్ కోటడిరి :**



నిజామాబాద్ జిల్లాలోని కోటగిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వృద్ధురాలైన తన కన్నతల్లిని మద్యానికి బానిసైన ఓ కొడుకు సజీవ దహనం చేశాడు. కోటగిరికి చెందిన భూమవ్వ కొడుకు మద్యానికి బానిసై రోజూ డబ్బుల కోసం తల్లిని వేధించేవాడు. ఈ క్రమంలో ఇవాళ కూడా డబ్బుల కోసం భూమవ్వతో గొడవపడ్డాడు. ఆమె తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో దాడి చేసి చంపాడు. తల్లిపై ఇంట్లోని పాత దుస్తులు వేసి నిప్పంటించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073